# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




YOUTH SHORT STORY COMPETITIONS : P.4

MATRIMONIAL : P.21

APPLICATION FORM : P.7


1. సంగీతమూర్తిత్రయ దినోత్సవం మార్చి 18, 1989. వివరాలు 5వ పేజీ
2. ఉగాది సంరంభం ఏప్రిల్ 1. వివరాలు 5వ పేజీ
3. డా॥ సి. నారాయణరెడ్డి పర్యటన. ఏప్రిల్‌లో వివరాలు 5వ పేజీలో

[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

FEBRUARY 1989

ADDRESS CORRECTION REQUESTED

# తెలుగు జ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి 6 ఫిబ్రవరి 1989 సంచిక: 2

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
**(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)**
1650 Ohio Avenue, North Brunswick, NJ 08902
తెలుగు కళాసమితి

**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876

**We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.**

**మా మాట:** అనుకున్న క్షణమే కార్యాచరణ చేయుటం డా. కే.వి. రావు గారి లక్షణం. డిసెంబరులో అన్నవెంటనే రావుగారు 1988 కని తెలుగు జ్యోతి నిధికి $2,500 విరాళమిచ్చి, 1989లో మరో $2,500 విరాళమిచ్చెదనని వాగ్దానము చేశారు. ఇదేవిధముగా మరిద్దరు వచ్చే మూడు సంవత్సరములలో $10,000 ఇవ్వగలమని అన్నారు. మీరందరూ ప్రయత్నిస్తే తెలుగు జ్యోతి సర్వాంగ సుందరంగా, ప్రతి నెలా తప్పక వెలువడే అవకాశం వుంది. ప్రచురణ ఖర్చులు, కాగితం ఖర్చులు ఎక్కువయ్యాయి. అయిదు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఈ పత్రిక వెలువడుతున్నది. మీ యధాశక్తి యీ నిధికి విరాళమివ్వండి. తెలుగింటి తెలుగు పత్రికంటే ఎలాగుంటుందో మన ముందుతరాల వారికి తెలుస్తుంది. ఈ జ్యోతికి వత్తి వేసిన మీరు చమురు కూడా సమకూర్చండి. మరోసారి కే.వి. రావు దంపతులకు కృతజ్ఞతలతో

— కిడాంబి రఘునాథ్

— సంపాదకులు —

విషయ సూచిక:

1. మా మాట ........ 2
2. అద్వితీయం ... కథ ........ 3
3. అధ్యక్షుని తొలిపలుకు ........ 4
4. Short story Competition ........ 4
5. సంగీత మూర్తి త్రయ దినోత్సవం .. ఉగాది ........ 5
6. NEWS ........ 7
7. 20 Questions .... KVR ........ 9
8. Question of The Month ... KVR ........ 9
9. నుదుటి వ్రాత .. కథ .. రాజనాల అంజనానందం ........ 10
10. గోళ్ళనుడి కట్టు .. బంగారు సరోజినీ దేవి ........ 11
11. భార్య - భాషా ... కథ ... కే. సరోజ ........ 13,14,15
12. వ్యక్తిస్వాతంత్ర్యము .. గేయం .. ఇందిర కొల్లి ........ 15
13. గాయకుల నేపథ్యం ........ 19
14. HINDU RELIGION ........ 16
15. MATRIMONIAL ........ 21
16. పరోపకారి ... కథ ... ఎస్. టి. రావు ........ 22,23
17. మిథ్య ... గేయం ... పాయసం సుబ్రహ్మణ్యం ........ 23
18. ఆంధ్రలక్ష్మి .. గేయం .. ఇందిరా రాజన్ ........ 23
19. ALPHABET SOUP ... KIRAN DEVISSETTY ........ 23
20. TAXES ..... DAMA ........ 25
21. అదితి-దితి .. పురాణ కథలు .. ప్రయాగ రామకృష్ణ ........ 27
22. త్రిశిర .... పురాణ కథలు .. ప్రయాగ రామకృష్ణ ........ 27
23. మళ్ళీ కన్యాశుల్కం . స్త్రీ పాత్రలు ... హరి ........ 29
24. ANSWERS TO 20 QUESTIONS ........ 31

*Please send us articles, poems, cartoons, news about yours & your loved ones achievements, interesting anectodes, marriages' notices and news about your community & Telugu Jyothi & enjoy*

EDITORIAL COMMITTEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

*Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.*

*PLEASE PATRONIZE OUR ADVERTISERS......*

పుష్ప సౌరభం

The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

"నాన్నా! నాకు కొత్త పుస్తకాలు కావాలి" అన్నాడు ఏడోక్లాసులోకి వచ్చిన శంకర్ ఏడుపు మొహం పెట్టి.

"ఎందుకోయ్ దండుగ! అన్నయ్య పుస్తకాలు వున్నాయిగా! అవి ఏడు ఈ యేడు! వచ్చే ఏడు చూద్దాంలే" అన్నాడు శివరావు.

"ప్రతి యేడు యిల్లాగే అంటున్నావు" అన్నాడు శంకర్.

"ఫో, అవతలికి ఫో వెధవా! అసలే స్ట్రైక్‌లో రెండునెలల జీతం పోయి నేనేడుస్తుంటే, నీ గొడవేమిటి మధ్య" విసురుగా లేచాడు శివరావు.

# (అ)ద్వితీయం

నెమ్మదిగా తల్లిదగ్గర చేరాడు శంకర్, "ఏమిటమ్మా! ప్రతి ఏడాది నాకే పాత పుస్తకాలేనా? కొత్త పుస్తకాలు కొనరా ఎప్పుడూ ఇంక?" ప్రశ్నించాడు జాలిగా.

తల్లి వాణ్ణి దగ్గరికి తీసుకుని, "చూడు నాన్నా! అన్నయ్య లాస్ట్ యియర్ సెవెన్త్ చదివాడు, వాడి పుస్తకాలు బాగానే వున్నాయి గదా! ఈ యేడాది అవి నీకు పనికొస్తాయి. మళ్ళీ అవే పుస్తకాలు కొని డబ్బు వేస్ట్ చేయడం ఎందుకు? ఆ డబ్బు వేరే యింకే పనికైనా ఉపయోగించుకోవచ్చు కదా!" అని బుజ్జగించి చెప్పింది.

శంకర్ మౌనంగా వెళ్ళిపోయాడు. కాని వాడి మనస్సు బాధ పడుతూనే వుంది. ఎప్పుడూ తన కన్నీ పాతవే. అన్నయ్య ఆడుకున్న బొమ్మలే తను ఆడుకున్నాడు, అన్నయ్య వేసుకున్న బట్టలే తను వేసుకున్నాడు. కొత్త పండగ వచ్చినా తనకి కొత్త బట్టలు వుండవు- అన్నయ్యేమో రోజు రోజుకీ పర్వతంలా ఎదిగిపోతున్నాడు, అవన్నీ తన కట్టే పెట్టేస్తున్నారు. ప్రతి యేడాది క్లాసులో అందరు చక్కగా కొత్త పుస్తకాలు కొనుక్కోవడం, మంచి మంచి బట్టలు వేసుకోవడం పేర్లు వ్రాయించుకోవడం. తనకేమో అన్నయ్య పేరున్న పుస్తకాలే అన్నీ! చివరికి స్కూల్లో తనకి సెకండ్ హాండ్ శంకర్ అని పేరు కూడా పెట్టేశారు.

అయ్యో! అనకూడదు గాని- ఈ అన్నయ్య లేకపోయినా బాగుండును. అప్పుడు నాకన్నీ చక్కగా కొత్తవె కొంటారు- అని కూడా అనుకోకపోలేదు శంకర్. (బహు సుకుమార స్వభావులైన పసిపిల్లల మనస్సుల లోపలి పొరల లోతులలోని, చెప్పరాని ఒక మహా రహస్యాన్ని బట్టబయలు చేసినందుకు, గత వర్తమాన ఆగామి సర్వ కాలములలోని పిల్లలు నన్ను శాశ్వతంగా క్షమింతురు గాక!)

ఎలాగో అలాగ, ఆ పుస్తకాల తోటే ఆ ఏడాది కూడా నెట్టేశాడు శంకర్. శలవల్లో తల్లితండ్రులతో కలిసి వసంత్, శంకర్; చిన్న మేనమామ పెళ్ళికి వెళ్లారు. పెళ్ళిలో హడావిడిగా అంతా వసంత్‌దే! శంకర్ ఎవరితో మాట్లాడకుండా మూగిలా ఎప్పుడూ ఓ మూల కూర్చునేవాడు. మళ్ళీ స్కూళ్ళు తెరిస్తే, మళ్ళీ తనకి పాత పుస్తకాలే గతి అన్నది వాడి మనస్సులోని దిగులు- అని తండ్రి గమనించలేదు గాని, తల్లి గమనించింది.

"శంకర్‌కి మాటలు రావు, శంకర్‌కి మాటలు రావు" అని పెద్ద మేనమామ కూతురు, ఐదో క్లాసు చదువుతన్న సత్యభామ శంకర్‌ని ఏడిపించసాగింది. సత్యభామ తండ్రి మాటల్లో అందుకుని, వసంత్‌తో "ఏరా! గడుగ్గాయ్! మా అమ్మాయిని చేసుకుంటావా?" అని అడిగాడు. "అదెప్పుడూ నా కోడలే" అని భార్య అంటుండగా శివరావు అందుకున్నాడు, "ఊరికే అంటె చాలదు, కట్నం బోలెడంత ఇవ్వాల్సి వుంటుంది". "నే వచ్చినా యివ్వను" అని నవ్వసాగాడు సత్యభామ తండ్రి.

"ఎవరు ఏమైనా ఈ పెళ్ళి జరగడానికి వీల్లేదు" అమాంతం పెద్ద గొంతుతో అందుకున్నాడు శంకర్. అంతా ఆశ్చర్యపోయారు. ఈ మూన్నాళ్ళల్లో వాడు మాట్లాడిన మొదటి మాట అది. "ఏరా! ఎందుకు వీల్లేదు?" అడిగింది తల్లి.

"నాకది నచ్చలేదు." సమాధానం.

"నీక్కాదోయ్ ముండా! అన్నయ్య కిస్తారు దాన్ని" అన్నాడు శివరావు నవ్వుతూ.

"అందుకే వీల్లేదంటున్నది. వాడు చేసుకున్న ఏడాదికి నా మొహానే కొడతారుగా దాన్ని" అంటూ అక్కడి నుంచి లేచి వెళ్ళిపోయాడు శంకర్.

తరవాతేం జరిగిందో తెలియదు కాని, ఆ యేడాది నుంచీ శంకర్‌కి కూడా కొత్త పుస్తకాలు, కొత్త బట్టలు కొనసాగాడు శివరావు.

విసురుగా లేచాడు పావని. "ఈ వెధవ నవలలు చదవలేక ఛస్తున్నాము. ఒక్క దానికీ అర్థం పర్థం లేదు. ఎందుకూ పనికిరాని వాళ్ళందరూ రాస్తున్నారీ మధ్య."

"ఔను. మవ్వెందుకు రాయిగూడదు?" అన్నాడు వాని బ్రష్ విదిలిస్తూ.



# అధ్యక్షుని పలుకు

తెలుగు కళాసమితికి అయిదేండ్లు నిండాయి. ఎంతో మంది సహాయంతో, ఎన్నో రకాలయిన కార్యక్రమములను యింత వరకూ నిర్వహిస్తూ వస్తున్నాము. ప్రత్యక్షంగానూ, పరోక్షంగాను సహకారాన్నందించిన మీయందరకూ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల తరఫున కృతజ్ఞతలనందజేస్తున్నాను. ముందు కూడా మీ అర్థ, అంగ బలములు సమకూరుతవని ఆశిస్తున్నాను.

ఈ సంవత్సరం ఎన్నో ముఖ్యమైన, వినూత్నమైన కార్యక్రమములను ప్రవేశపెట్టబోతున్నావము. ముందుస్తుగా ఏప్రిల్ జరుపబడే ఉగాది కార్యక్రమమునకు డా. సి. నారాయణరెడ్డి గారు వస్తున్నారు. 1988 రాజ్యలక్ష్మి అవార్డు గ్రహీతగా వీరు మన సమితి తరఫున ప్రతి సంవత్సరమూ బహూకరించే "కే.వి. రావు - జ్యోతి రావు" అవార్డును స్వీకరించడానికి వస్తున్నారు. శ్రీ సినారె గారు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఓపెన్ యూనివర్శిటీకి వైస్ చాన్స్‌లర్‌గా వున్నారు. గత 40 సంవత్సరాలుగా తెలుగు సాహితీప్రపంచంలో ఒక విశిష్టస్థానము పొందియున్నారు. సినారె గారు. ఆ కార్యక్రమమునకు మీరందరూ విచ్చేయగలరనీ ప్రార్థిస్తున్నాను.

ఈ జూలై నెలలో హ్యూస్టన్ మహానగరంలో ఆరవ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము జరుగుతున్న విషయం మీ కందరకూ విదితమే. ఆ సంస్థలో సభ్యులయిన మన సమితి తరఫున మీరందరూ ఆ కార్యక్రమములో పాల్గొన గలరని ఆశిస్తున్నాను. సాంస్కృతిక కార్యక్రమములోనూ, మిగతా కార్యక్రమములోనూ ఎక్కువ సంఖ్యలలో పాల్గొనండి. ఆ సమయానికి ఎంతో మంది కళాకారులు రావచ్చును. వారి కార్యక్రమములను కూడా మన సమితి ఏర్పాటు చేయవచ్చును.

ఏప్రిల్, మే నెలలలో శ్రీ కె. శివప్రసాద్ యాలపాటు బృందము, శ్రీ కళాకృష్ణ నాట్యబృందం మన సమితి తరఫున రప్పించటానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

డిసెంబరు నెలలో మనం న్యూయార్క్‌లో జరిపిన కార్యక్రమము దిగ్విజయమయిన సందర్భంగా మే నెలలో మరో కార్యక్రమము జరుపవలెనని కొందరు వెలిబుచ్చారు. ఆ విషయములో కూడా ఆలోచనలు, సంప్రదింపులు జరుగుతున్నవి.

ఇంకో ముఖ్యవిషయము. గత అయిదు సంవత్సరములుగా ఉపయోగించుకుంటున్న CONACKAMACK MIDDLE SCHOOL అధికారులు, జానిటర్ల ఫిర్యాదున ననుసరించి మనకు ఆ ఆడిటోరియమును ఇవ్వనిరాకరించారు. ముఖ్య కారణాలు మనం కొన్ని రూల్సు పాటించడం లేదని, పిల్లలు ఎక్కువగా అల్లరి చేస్తున్నారని, బయట హాలులో పరుగెడుతూ ఆడుకుంటున్నారని. ఇంకో స్కూలు కోసం ప్రయత్నిస్తున్నము. సమయానికి అందరూ వచ్చి, పిల్లలకు నచ్చచెప్పి వారి చేత కార్యక్రమాంశాలను చూపించడం చేసి, తలా ఒక చేయి వేసి హాలును, ఆడిటోరియంను శుభ్రంగా వుంచుతే ఈ పరిస్థితులు రావు. లేకుంటే మనకు స్థలము దొరకక పోవచ్చును. ఈ విషయంలో మీ యందరి సహకారం కావాలి. మీ సలహాలను కూడా పంపండి. ఇంతేమరి.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో . . . . . . . . . . రామకృష్ణ చలికొండ, అధ్యక్షులు [illegible]

$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$

## SHORT STORY & CARTOON COMPETITIONS FOR CHILDREN BY TELUGU FINE ARTS SOCIETY

Rules:

* Children must be under 18 years of age. (Different Prizes for different age groups)
* Stories must be original and should be related to the life of Indians in India and Abroad.
* Stories could be written in English or Telugu limited to Four ($8\frac{1}{2}$"x11" typed on one side double spacing only) pages with a maximum of 1000 words. This applies to Telugu too.
* Cartoons should be non-political and original and drawn using black ink or a charcoal pencil.
* Entrees can be more than one with no limit on number of entrees per person. Entrees should contain a statement that they are original and not copied from anywhere.
* All entrees should be sent to the Editor, Telugu Jyothi, 1 Wood Lake Drive, Piscataway, NJ 08854, on or before **MARCH 31, 1989** and should be attested by the parents indicating the child's age and their willingness for the child's participation in the short story/cartoon competition.
* All rights are reserved by the editorial committee of "Telugu Jyothi" and the winners will receive attractive prizes. **FOR THE EXCEPTIONAL ARTICLE, WIN A FREE TICKET FOR "ROUND TRIP TO FLORIDA ( DISNEY LAND).**

**YOUR PARTICIPATION IS APPRECIATED.** For further information, please contact:
Dr. M.D.N. Rao, (201) 627-8245/8491 or Mrs. Indira Kolli, (914) 357-1196.

$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$

# తెలుగు కళా సమితి,
# తెలుగు సంస్కృతి కేంద్రం

సహకారంతో జరుపు

## సంగీత మూర్తిత్రయదినోత్సవం

(సర్వశ్రీ త్యాగరాజ, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితార్ సంస్మరిస్తూ)

మార్చి 18, 1989, శనివారం ఉదయం 9.30 గం||
ఫుడ్ సైన్సెస్ ఆడిటోరియం, రట్గర్స్ యూనివర్శిటీ
కుక్ కాలేజీ, న్యూబ్రన్స్‌విక్, న్యూజెర్సీ.

కార్యక్రమం

| | |
|---|---|
| 9.30-10.00AM | పూజ |
| 10.00-11.00AM | త్రిమూర్తుల బృందకీర్తనావళి |
| 11.00-12.30AM | చిన్నపిల్లలచే గానం |
| 12.30-1.30PM | మధ్యాహ్న భోజనం |
| 1.30-2.15PM | కుమారి మైత్రేయి శర్మ, గాత్ర కచ్చేరి, (బోస్టన్) |
| 2.15-4.30PM | పెద్దలచే గానం. |

గానలహరిలో పాల్గొనదలచినవారు: శంకర్రావ్ పోలేపల్లి (201) 264-7422, ప్రభ రఘునాథ్ (201) 463-0876, అంబారావు (718) 463-5472, రామకృష్ణ చలికొండ (201) 937-6991, మాధవి వేమూరి (201) 251-4983, అరుణ మంగిపూడి (201) 422-8440.

ఆఖరుతేదీ మార్చి 11, 1989.

త్రిమూర్తుల కీర్తనలు ఒకటి మించకుండా రాగాలాపన, స్వరప్రస్తారము లేకుండా పాడవలెను.

x అందరూ పాల్గొనండి x

---

# THE TELUGU FINE ARTS SOCIETY, INC.
in cooperation with the
# TELUGU CULTURAL CENTER

CORDIALLY INVITES YOU TO A GRAND CELEBRATION OF

## SANGEETA MURTHY TRAYA DINOTSAVAM

(IN HONOR OF SARVASRI THYAGARAJA, SYAMA SASTRI, MUTHUSWAMY DIKSHITAR)

**ON MARCH 18, 1989 SATURDAY, AT 9.30 A.M.**
**at FOOD SCIENCES AUDITORIUM, COOK COLLEGE,**
**RUTGERS UNIVERSITY, NEW BRUNSWICK, NJ.**

PROGRAM

| | |
|---|---|
| 9.30 AM - 10.00 AM | Pooja |
| 10.00 AM - 11.00 AM | Group Singing of Kirtanas of Trinity |
| 11.00 AM - 12.30 PM | Vocal & Instrumental Music by Children |
| 12.30 PM - 1.30 PM | Lunch |
| 1.30 PM - 2.15 PM | Kumari Maitreyi Sarma, Boston, Vocal |
| 2.15 PM - 4.30 PM | Vocal & Instrumental Music by Adults. |

FOR FURTHER INFORMATION AND PARTICIPATION PLEASE CALL TILL MARCH 11, 1989:
Mr. Sankara Rao Polepalli: (201) 264-7422, Mrs. Prabha Raghunath: (201) 463-0876, Mrs. Amba Rao: (718) 463-5472, Mr. Ramakrishna Chalikonda: (201) 937-6991, Mrs. Madhavi Vemuri: (201) 251-4983, Mrs. Aruna Mangipudi: (201)

ONLY ONE KRITI OF THE TRINITY SHOULD BE PRESENTED WITHOUT SWARAM OR AALAAPANA



DIRECTIONS: New Jersey Turnpike to Exit 9 to Rt.18 North or West to Rt.1 South*-Garden State Parkway to Rt. 1 South*- Rt.287 North or South to Rt.1 South* -*ON RT.1 SOUTH AFTER PASSING SEARS ON THE RIGHT IN NEW BRUNSWICK, NJ TAKE THE College Farm Road EXIT. AT THE YIELD SIGN MAKE RIGH AND AFTER 3/4 MILE MAKE RIGHT INTO THE PARKING LOT. ON RT. 1 NORTH AFTER ROUTE 130 TAKE College Farm Road EXIT. FOLLOW THE ROAD TO THE RIGHT, UNDER RT.1 AND AFTER PASSING SQUIBB ON LEFT MAKE LEFT AT THE YIELD SIGN. AFTER 3/4 MILE MAKE RIGHT INTO PARKING LOT OF THE FOOD SCIENCES BUILDING.

---

# తెలుగు కళాసమితి

సగర్వంగా సమర్పించు

## ఉగాది సంరంభం

ఏప్రిల్ 8 OR 15, *శనివారం, సాయంత్రం 5 గంటలకు

కార్యక్రమము: రాజ్యలక్ష్మి బహుమతి గ్రహీత డా. సి. నారాయణరెడ్డిగారిచే, "కే.వి.రావు-జ్యోతిరావు" అవార్డు బహూకరణ, సంగీత మాధురి, నృత్యములు మొదలగునవి. పూర్తి వివరములకు: మార్చి పత్రిక చూడండి. ముందు విందుభోజనము, ఆ వెనుక కార్యక్రమము. వివరములకు: రామకృష్ణ చలికొండ (201)937-6991
మాధవి వేమూరి (201) 251-4983
గారలను సంప్రదించండి

*(ఇంకా నిర్ణయము కాలేదు)
స్కూలు వసతిని బట్టి)

(ఈ కార్యక్రమం ప్రతి ఏడాదీ జరుపబడే CONACKAMACK స్కూల్ లో గాక ఇంకొక చోట జరుపబడుచున్నది. స్థలనిర్ణయము వెంటనే మీకు తెలియజేసేను.)

---

# ఆహ్వానము

ఉగాదికి డా. సి. నారాయణరెడ్డి గారి ఆగమన సందర్భమున సాహితీ కళాకారుల సమ్మేళనము ఏర్పాటు చేద్దామని ఉవ్విళ్ళూరుతున్నాము.

ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా మీ రచనలు, కవితలు, చిత్రాలు పంపించి, ప్రోత్సహించండి

"కుక్షి నిండ సాహితీ భక్ష్యముల నింపి
పక్షిలా భావనోద్వేగ నింగి కెగిరి
తెలుగు మనసులు తెలుసుకుందాము
తెలుగు తేనియలు జుర్రుకుందాము!!"

వివరములకు: డా. M.D.N. రావు (201) 627-8245 OR (201) 627-8491, డా. K. రఘునాథ్ (201) 463-0876, శ్రీమతి ఇందిరా కొల్లి (914) 357-1196, శ్రీ మహేష్ సలాది (718) 956-9151.

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

Century 21 REALTOR MLS

ANN CAIAZZO REALTY, INC.
1525 HIGHWAY 1 SOUTH
NORTH BRUNSWICK, NEW JERSEY 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

* Buying a home
* Selling a home
* Commercial and Investment Property
* Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M
(201) 227-3564

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

# త్యాగరాజు కీర్తన

కల్యాణి రాగము - ఆదితాళము

పల్లవి ॥ కారు వేల్పులు నీకు సరి ॥కారు॥
అనుపల్లవి ॥ కారుకు జిలకరసంబా కంతరమైనట్టుగాని ॥కారు॥
చరణాలు ॥ దీవటికి దీపమురీతి కావేటికి కాలువల రీతిగాని ॥కారు॥
తమ్మివైరికి తారకుల రీతి
కమ్మ విల్తునికి కాంతి నరుల రీతిగాని ॥కారు॥
సాగరానికి సరసు రీతి
త్యాగరాజునుత ధరలో రామనీకు సరి ॥కారు॥

'రామా. నీకు సరితూగే దేవుడు లేడు' అని చెప్పడానికి త్యాగరాజుగారు కొన్ని దృష్టాంతాలను చూపిస్తున్నారు.

సామాన్య రకమైన కారు (ముతక) బియ్యాన్ని "జిలకర సంబాకు" అనే సన్నరకం బియ్యంతో పోల్చలేము. ['జిలకర సంపాకాంతరమైనట్టు' అని మరో పాఠం. ఇలా చెప్పుకుంటే మాములు కారపు వంటకి జీలకర్ర కారం వేసిన వంట సరితూగదు అని అర్థంవస్తుంది. అంతే కాదు. త్యాగరాజుగారు కారపురుచి బాగా తెలిసిన వదహారణాల తెలుగువాడు అని సమర్థించ వచ్చు.] [హాస్యబ్రహ్మ భమిడిపాటివారి పాఠం ఇది] గోదావరికీ గొద్దిలేటికీ సామ్యమా అని వాడుక. అలాగే కావేరీనదికి పిల్ల కాలువలు సరికావు. ఎంతటి అందగాడైనా మన్మధుడికి దీటు కాలేదు. చంద్రుడి వద్ద నుండి వచ్చే కాంతికి నక్షత్రాల కాంతి పోలదు.

ఇలాంటి ఉదాహరణలతో రాముడి ప్రత్యేకతని ఎత్తి చూపడంలో త్యాగరాజుకి ఆయనే సాటి అని మనం కచ్చితంగా చెప్పవచ్చు.

"వేల్పులు" అని అనడంలో ఆయన క్షుద్రదేవతలనే నిరసిస్తున్నట్లు చెప్పుకోవాలిగాని మిగిలిన దైవాల్ని నిందించినట్లుగా అనుకోలేం. ఎందుకంటే ఆయన ఇతర శ్రేష్ఠదైవాలపై కూడా పాటలను వ్రాశాడు కనుక. అన్యమత దూషణంకూడా ఆయన అభిమతం కాదు. [సుఖిఎవ్వరో- (కానడ రాగము) అనే పాటలో ఈ విషయం మనకు స్పష్టంగా తెలుస్తుంది.]

**వివరణ: శ్రీ కొల్లూరి సత్యరామ శివప్రసాద్**



feeding Mother by SINDHURA MITTINTI
RANDOLPH, NJ 6 Years

A letter to the Editor:

A friend of mine gave me a few copies of Telugu Jyoti a few days back. I appreciate TFAS for bringing an excellent Telugu monthly magazine and giving the encouragement to the local talent of North America. I enjoyed reading from the front page to the last with all interesting articles covering all topics. My hearty congratulations to TFAS, Telugu Jyoti editorial board for a fine job well done. Signed: Padmanabha Cherukuri
Madison Heights, MI

**NEWS:** As of 2/5/89, nothing has been reported in the gruesome murders of Dr. & Mrs. Cheruvu Lakshmana Rao. The reward for the information is increased to $22,500. The police said they have some clues and investigating to the best of their abilities.

**DR. C. NARAYANA REDDY WILL BE VISITING U.S. during the month of April, 1989.** In addition to receiving the K.V.Rao & Jyothi Rao award at our Ugadi function, he will be visiting a few cities. For information: Dr. K.V. Rao (718) 886-4647/Mr. Chalikonda (201) 937-6991.

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
77 Hillcrest Avenue, Morristown, NJ 07960
తెలుగు కళాసమితి
TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM
19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________ LAST ______________ FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________ LAST ______________ FIRST

CHILDREN/ DATE OF BIRTH ______________ ______________

ADDRESS: ______________ NO./STREET/APT.NO.
______________ CITY/STATE/ZIP CODE

PHONE: ______________

OCCUPATION: ______________ MEMBER'S ______________ SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE___________ SIGNATURE___________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18/YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS
C/O RAMAKRISHNA CHALIKONDA, 1650 OHIO AVE
NORTH BRUNSWICK, NJ 08902. (201) 937-6991

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202
By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)



## *The Fastest Way For Your Savings To Grow...*

### Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

### Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

### It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

### You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

YOUTH FORUM

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.Rao. M.D.

In this forum, every month Telugu Jyothi publishes 20 interesting questions and provides answers elsewhere in this issue.
The topic of this month, is 'Butterflies and Moths'. As you know they are the most colorful and beautiful flying creatures. They both belong to Lepidoptera, meaning 'scaly wings', (which sticks to our fingers when we hold them) and the scales give them the color and pattern of the wings, which otherwise, is transparent. Now, on the subject ....

1. What are the differences between moths and butterflies ?
2. Which color is non-existant in moths and butterflies ?
3. Can a butterfly survive a torn wing ?
4. What is chrysalis ?
5. What are the ways butterflies and moths defend themselves ?
6. Which butterfly/moth is the biggest and which one smallest ?
7. What is the life-span of moths/butterflies ?
8. Which is the worst enemy of moth/butterfly and the caterpillar ?
9. Name some places where you can not find moths/butterflies.
10. In which countries and climates, do moths/butterflies exist most ?
11. What do moths/butterflies eat most ? what do caterpillars eat most ?
12. What do butterflies do in winter ?
13. Do all butterflies migrate ?
14. How can butterflies survive long flights ?
15. How do moths find their way in the dark ?
16. How fast and how far can a butterfly fly ?
17. Ecologically, when did butterfly evolve (before or after man) ?
18. How many kinds of moths/butterflies (species) are there ? Guess!
19. Do butterfly have brains ?
20. What is so special about Ross's metalmark butterfly ? (ANSWERS: P.31)

### ANSWER TO LAST MONTH'S "QUESTION OF THE MONTH"

KVR

Q : Which city/town is considered to be exactly on Equator in the world ?

A : Keto in Ecador (South America).

### QUESTION OF THE MONTH

(ANSWER IN NEXT MONTH'S ISSUE

Q : Four US states start and end with the same alphabet. Which are they ?

BANK OF BARODA

**We bring you 78 years of service.**
**Dedication and Experience...**
**...We bring you our image —**

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Services:
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

Member FDIC

తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన రచన.

# మొదటి వ్రాత

## రొజనాల అంజనానందం

శ్రావణ మాసం తెలుగింటి ఆడ పడుచులను ఆనంద డోలికల్లో వూగిస్తుంది. కన్నె పిల్లలూ, కొత్త పెళ్ళి కూతుళ్ళూ మంగళ వారాల్లో మంగళ గౌరీ వ్రతమూ, శుక్రవారాల్లో వరలక్ష్మీ వ్రతమూ చేసుకుంటారు.

మంచి మొగుడు కావాలని కన్నె పిల్లలూ, చేసుకున్నవాడు పది కాలాల పాటు చల్లగా వుండి తమ పసుపు కుంకుమలు, ఐదోతనము, నిత్యమూ, సత్యమూ కావాలని వివాహితలు కోరుకుంటారు.

ఉదయంపూట తలంట్లూ, పూజలూ, సాయం సమయాల్లో పేరంటాలూ, పట్టు చీరల సింగారాలు- వీథులన్నీ ఎంతో సందడిగా వుంటాయి ఈ తెలుగు నాట.

గ్రీష్మం వెళ్ళి శ్రావణం రావటం వల్ల "బ్లేజ్ వాడ"గా ప్రసిద్ధిపొందిన విజయవాడ ఆ రోజు సాయంత్రం కాస్త ఆహ్లాదకరంగా వుంది. పేరంటానికి వెళుతున్న కొత్త పెళ్ళి కూతురులా, చల్లని పిల్లగాలి మెల్లగా వీస్తోంది కృష్ణానది మీది నుంచి.

రాజ్యలక్ష్మమ్మగారు గదిలో నుండి హాల్లోకి వచ్చారు. కొడుకు తెచ్చిన కొత్త చీర కట్టుకుని, తలలో ఒక మందారం తురుముకొని, యాభై మూడు వసంతాల వయసుతో వచ్చిన నిండుతనంతో సాక్షాత్తు మంగళ గౌరీ దేవిలా నట్టింట్లో నిలబడి - "రమా- నేనలా సరస్వతమ్మగారి యింటి దాకా వెళ్ళొస్తాను-తలుపేసుకో" అంటూ కాస్త పెద్దగానే చెప్పారు.అప్పుడే నిద్ర లేచిన భర్తతో కబుర్లు చెబుతున్న రమ హాల్లోకి వస్తూ ప్రశ్నార్థకంగా చూసింది అత్తగారిని.

"శ్రావణ మంగళవారం కదూ! సరస్వతమ్మ కూతురు నోములకు పుట్టింటికి వచ్చిందట. పేరంటానికి వెళ్ళొస్తాను" అన్నారు రాజ్యలక్ష్మమ్మగారు.

"నేనూ వస్తానత్తయ్యా! ఎన్నాళ్ళయిందో పేరంటానికి కంటూ వెళ్ళి- ఒక్క నిమిషం ఆగరాదూ" అంటూనే బాత్‌రూంలో దూరిపోయింది రమ.

హాల్లో సోఫాలో కూర్చున్న అత్తగారి దగ్గరకు పది నిమిషాల్లో ముస్తాబయి వచ్చి "నేను రెడీ! పదండత్తయ్యా" అన్న కోడలు రమ వంక ఆప్యాయంగా ఒక్కసారి చూసుకొని "ప్రయాణం బడలికతో వుంటావు- రాలేనంటావేమోనని, నిన్ను రమ్మన లేదే" అంటూ సంజాయిషీ చెబుతూ సరస్వతమ్మ గారి యింటి వైపు దారి తీశారు.

ముంగిట్లోనే ఎదురొచ్చిన సరస్వతమ్మగారు సాదరంగా "రా వదినా" అంటూ ప్రశ్నార్థకంగా రమ వైపు చూశారు. "మా చిన్న కోడలు" అంటూ రాజ్యలక్ష్మమ్మ గారు కోడలి భుజం మీద ప్రేమగా చెయ్యి వేసి పొదివి పట్టుకొని, ఇంకా ఏదో చెప్పబోతూ వుండగానే, బిలబిలమంటూ అరడజను మంది కన్నె పిల్లలు పట్టు లంగాల రెపరెపలతో గుమ్మంలో హడావిడిగా అడుగుపెట్టడంతో ఇంకో వైపుకు వెళ్ళారు సరస్వతమ్మగారు.



హాల్లో పరిచిన తివాచీ మీద పెద్దా, చిన్నా పది మందిదాకా వున్నారు పేరంటాళ్ళు. వచ్చే వాళ్ళు ఇంకా వస్తూనే వున్నారు. ఒక ప్రక్కగా వెళ్ళి కోడలు రమతో సహా కూర్చున్నారు రాజ్యలక్ష్మమ్మ గారు.

సరస్వతమ్మగారి కూతురు ప్రశాంతి ముత్తయిదువ అందరి దగ్గరకూ వస్తూ, వారిని అలంకరిస్తూ, అక్షతలు వేయించుకుంటూ, ఆశీస్సులు అందుకుంటూ మెల్లగా సాగుతోంది.

సరస్వతమ్మగారు మెల్లగా వచ్చి రాజ్యలక్ష్మమ్మ గారి ప్రక్కన కూర్చుంటూ, "చిన్న కోడలన్నావు వదినా, ఎన్నో కోడలు" అంటూ ప్రసంగం ప్రారంభించారు.

"రెండో కోడలు వదినా- మా రామకృష్ణ భార్య" అంటూ రమను పరిచయం చేశారు.

"నమస్కారమండీ పిన్నిగారూ" అంటూ నమ్రతగా జవాబిచ్చిన రమను చూసిన పేరంటాళ్ళు అందరూ మనసుల్లోనే మెచ్చుకున్నారు.

ప్రక్కనే కూర్చున్న పేరంటాళ్ళు కూడా వీళ్ళ ప్రసంగంలో పాలు పంచుకుంటూ, "బెంగుళూరులోనే కదూ వీళ్ళుండేది" అంటూ ఒకామె అడిగింది చనువుగా.

"అబ్బే! బెంగుళూరు వదిలి ఐదేళ్ళయింది. ఇప్పుడు వీళ్ళు అమెరికాలో వుంటున్నారు" అంటూ గర్వంగా చెప్పారు రాజ్యలక్ష్మమ్మ గారు. ఆవిడ మొహంలో ఒక వింత కాంతి తళుక్కుమంది.

"అలాగా! అబ్బాయికి ఎందులోనో పని?" అంటూ ఒకామె అంటే, "మా వాడు సైంటిస్టు కదా! ఉపగ్రహాలు తయారుచేసే కంపెనీలో" అంటూ ఆనందంగా చెప్పారు రాజ్యలక్ష్మమ్మగారు. ఆవిడ శరీరంలోని ప్రతి అణువూ కూడా, ఆ ఉపగ్రహాలు తానే తయారుచేస్తున్నంత తృప్తినీ, ఆనందాన్ని పొందుతున్నాయంటే అతిశయోక్తి కాదు.

"మీ వాళ్ళు అమెరికా వెళ్ళి ఎన్నాళ్ళయిందేమిటి" అంటూ ఇంకో పెద్ద ముత్తయిదువ అడిగితే " ఐదేళ్ళయింది పిన్నీ" అంటూ మెల్లగా కళ్ళు తుడుచుకొని "ఇన్నాళ్ళకు వీళ్ళకు ఇండియా రావాలనిపించిందమ్మా" అంటూ నిష్ఠూరంగా అన్నారు రాజ్యలక్ష్మమ్మగారు.

"అదేం లేదండీ! దగ్గరా, దాపా! రావాలంటే మాటలా! సంవత్సరానికోసారి రావాలని మాకూ వుంటుందండీ, కాని ఎలా? సంవత్సరమంతా దాచుకున్న డబ్బు, ఒక్కసారి ఇండియా వచ్చి, వెళితే హూష్ కాకి అయిపోతుందండీ. వీళ్ళందరినీ చూడాలని ఎంత ఆరాటం వున్నా, ఐదేళ్ళపాటు దాన్ని మనసులోనే దాచుకోవలసి వచ్చింది" అంటూ వివరిస్తున్న కోడలి వైపు చూస్తూ-

"ఏడాదికోమారు మీరు వచ్చినా, మనసు

ఇలాగే మీ కోసం ఎదురు చూస్తూ వుంటుందే పిచ్చిదానా'' అన్నారు రాజ్యలక్ష్మమ్మగారు. మనసు ఆర్ద్రత చెంది, ఆ తడి ఆమె కన్నుల్లో స్పష్టంగా కనిపించింది.

''ఇన్నాళ్ళు అమెరికాలో వున్నారు కదా! ఏ మాత్రం దాచారో'' అంటూ దీర్ఘం తీసింది ఓ కోనంగి ఆరా తీయాలన్న కోరికతో. ''దాపరికమా! ఏమన్నానా? ఒక ఇల్లూ, ఇంటికి కావలసిన హంగులూ అమర్చుకొనే సరికి ఐదేళ్ళు పూర్తయి నయి'' అని చెప్పింది రమ.

సరస్వతమ్మగారి కూతురు ప్రశాంతి వీళ్ళ దగ్గరికి రావటం, వరుసగా అందరినీ పూజించి ఆశీస్సులు పొందటం పూర్తయి వాయనాలు ఇస్తోంది. ఒక్క ప్రక్కగా కూర్చొని వీళ్ళ వంకే పరీక్షగా చూస్తున్న దుర్గమ్మగారు '' మీ కోడలి పుట్టిల్లు రేపల్లె కదూ!'' అంటూ ప్రశ్నించటంతో కొద్దిగా వెటకారం ధ్వనించింది.

ఆనందపు డోలికల్లో తేలిపోతున్న రాజ్యలక్ష్మమ్మగారికి ఆ వెటకారం మనసును తాకలేదు. మామూలుగా ''అవునండీ- నారాయణమూర్తిగారి రెండో అమ్మాయే మా కోడలు. మా వియ్యాలవారు మీకు తెలుసా?'' అంటూ అడిగారు.

''అయ్యో! తెలీకపోవటమేం! బాగా తెలుసు'' అంటూ వత్తి పలికారు దుర్గమ్మగారు. ఆ మాటల్లో వున్న ఏదో వ్యంగ్యం కాస్త చురుక్కున తగిలింది రాజ్యలక్ష్మమ్మగారి ఎదకు ఓ మూల. రాజ్యలక్ష్మమ్మగారి మౌనం దుర్గమ్మగారిని కాస్త రెచ్చగొట్టినట్టయింది.

''సుమారు పదేళ్ళయిందనుకుంటాను. మేము బందర్లో వుండగా నారాయణమూర్తిగారు మా యింటికి వచ్చారు. ఆ యేడే మా పెద్దాడు బియ్యే పాసయ్యాడు. వాళ్ళ రెండో అమ్మాయిని మా పెద్దాడికి చేసుకోమని మొహమాటపెట్టేశారు. సంప్రదాయం గల కుటుంబం, బాగా వున్న వాళ్ళు కదా అని మొత్తం పది మందిమి వెళ్ళాం పిల్లని చూడ్డానికి.'' అంటూ కాస్త ఆగి శ్రోతలందరినీ ఓమారు ఓరగా చూశారు దుర్గమ్మగారు. ఈ ప్రసంగం ఎలా మలుపు తిరుగుతుందా అని ఆసక్తిగా చూస్తున్నారంతా.

''తీరా వెళ్ళాక చూడబోతే పిల్ల నల్లగా, పీలగా, ఎలక పిల్లలా వుందనుకోండి. వెళ్ళిన వాళ్ళం అవాక్కయిపోయాం. ఇహ మా పెద్దాడు ఆముదం తాగిన మొహం పెట్టేశాడు. పిల్ల నచ్చితే, కట్న కానుకల విషయంలో ఏమీ లోపం చేయనండీ అంటూ పాపం నారాయణమూర్తిగారు ఎంతో జాలిగా అన్నారు కూడా మా వారితో. ఏదో అయిపోయింది. ఈ పదేళ్ళలో ఈ అమ్మాయి కాస్త రంగు మారినట్టుంది'' అంటూ ముగించారు దుర్గమ్మగారు.

''ఈ దుర్గమ్మకు ఎప్పుడు, ఎలా మాట్లాడాలో తెలియదు'' అని ఒకరూ, ''ఏం కాదు! ఆవిడ బుద్దే అంత'' అని ఇంకొకరు, ''అయినా, ఇన్నేళ్ళ తరువాత ఈ ప్రసంగం తేవటం ఆవిడ లేకితనం కాక మరేమిటి'' అని మరొకరు, ''ఈ దుర్గమ్మ మాటల్లో ఎంత విషం కక్కిందో'' అని ఒకరు, ఇలా అందరూ గుసగుసలాడుతున్నారు.

ఈ పెల్లాంటి దుర్గమ్మగారి మాటలతో చైతన్యం లేని బొమ్మలా అయిపోయింది రమ. నిమ్మకు నీరెత్తినట్టు ప్రశాంతంగా వున్నది ఒక్క రాజ్యలక్ష్మమ్మగారే!

అమెరికా నుండి ప్రయాణం చేసి, తనూ, భర్త, పిల్లలు ఉదయమే విజయవాడ చేరారు కదా! హాయగా విశ్రాంతి తీసుకోక, ఈ పేరంటానికి ఎందుకొచ్చినట్టు అని గాయపడిన రమ మనసు పరితపిస్తోంది.

''చూడు దుర్గమ్మా!'' అంటూ గంభీరంగా వున్న రాజ్యలక్ష్మమ్మగారి పిలుపుతో హాలంతా నిశ్శబ్దమై పోయింది. ఆవిడ స్వరం దృఢంగానూ, నిశ్చలంగానూ వుంది.

''మీ పెద్దాడు ఏం చేస్తున్నాడూ!'' అని అడిగారు రాజ్యలక్ష్మమ్మగారు.

''మా వాడికేం! బియ్యే పాసయ్యేక ఆరు మాసాలకే కరెంటాఫీసులో వుద్యోగం వచ్చింది. హాయిగా వున్నాడు. ఆ యేడే పెళ్ళి కూడా చేశాం'' అంటూ చెప్పారు దుర్గమ్మగారు.

రాజ్యలక్ష్మమ్మగారు మెల్లగా లేచారు. వాయనాలు వున్న జేబురుమాలు ఒక చేత్తో పట్టుకుని, రెండో చేత్తో రమను లేవదీసి ఒక్కొక్క మాట స్ఫుటంగా ఇలా అన్నారు:

''ఇంజనీరింగ్‌లో ఎం.ఇ. పట్టా పుచ్చుకొని, రిసెర్చి చేసి, అమెరికా దేశంలో పెద్ద సైంటిస్టుగా వున్న నా కొడుకు రామకృష్ణకు భార్యగా, ఎయిర్ కండిషన్ చేసిన యింట్లో, పిల్లలతో సుఖంగా వుండాలని దాని నుదుట బ్రహ్మ వ్రాసే, మీ ఈ పిల్ల ఎలా నచ్చుతుంది చెప్పు'' అంటూ విసవిసా నడిచి వెళ్ళిపోయారావిడ. వెనకే వూరడిల్లిన కోడలు!

## గళ్ళనుడికట్టు-13 - బంగారు సరోజినీ దేవి. EAST HILLS, NY

**ఆధారాలు - అడ్డము**

1. నయాగరా ఒకటి
5. కోపములో ప లేదేమి?
8. జిత్తులమారి జంతువు
9. ఆతని పలుకులో ఏమీ లేదు.
13. తారు — —.
14. క్షేరము, తిరగబడింది.
15 తిరుగబడ్డ యుద్ధం.
16. తారుమారైన విన్నపము.
18. ఇది పోస్తే ఒలి వాగుడు.
19. మాంత్రికుడు కలగూరగంప.
20. సొమ్ములు
22. శత్రువు
23. ఓంకారం
24. అధైర్యపడవద్దు.
27. సీల
28. స్నానం.. చిన్నపాపల
29. ఆది విష్ణువు
30. ముక్కుచివర
32. కలగాపులగమై వి క్రుతమైన విషయము
33. ప్రేమ, కలగాపులగం
34. పెద్ద యిల్లు
35. రైతు.

**ఆధారాలు - నిలువు**

1. జాతీయగీత భాగము
2. కరిగించి సీలు వేసేది
3. అతను పురి – పడెను.
4. మౌనుల చిత్తవృత్తి
5. రాజప్రాసాదము
6. జీవుడు
7. లంచము, మరోపేరు
10. వాయుపుత్రుడు
11. దీపావళి సామాను
12. కత్తి ఆట
17. తిరుపతి దేవుడు
21. గురిలో కొమ్ము లేదు
24. జీవన భృతి
25. ఒకరి నామము.
26. దుర్యోధనుడు భంగపడ్డ చోటు.
31. మేనకోడలు చెల్లి
36. రాముడు
37 వివరణములో రలేక కలగాపులగమయింది




జవాబులు వచ్చే పేజీ 29

### శవరంజని

ఓ అమెరికా భాగ్యవంతుడు వీలునామా రాస్తూ తన అంత్యక్రియలప్పుడు తప్పని సరిగా బ్యాండు మేళం పెట్టాలన్నాడు.

''చిత్తం తమరా సందర్భంలో ఏ పాట వినదల్చుకునారో కూడా చెబితే, ఆ పాట కూడా రాస్తాను'' అన్నాడు అతి వినయంగా వీలునామా రాస్తున్న ప్లీడరు.

### రెండు బోర్-డులు

ఒక సిటీ పార్కులో రెండు బోర్డులు యిలా తగిలించగా చూశాము.

ఈ పార్కులో గడ్డి పశువులకు మేపరాదు

-నగర మునిసిపాలిటీ

ఈ బోర్డును లక్ష్యపెట్టవద్దు

-పశువు

INVESTMENT MANAGEMENT

## STOCKS, BONDS & OPTIONS

## DISCOUNT BROKER



*Gives*

**FULL-SERVICE**

1. Investment Information
2. Savings on Commissions
3. Retirement Accounts: IRAs & KEOGHs

**Vaikunta Murty Gulivindala**

**WILLIAM M. CADDEN & CO.**
100 WALL STREET, 21st Floor, New York, New York 10005
**800-221-2889 MURTY 212-747-5018**
MEMBER, NASD / SIPC

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

## NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372

* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

## BOJEDLA & COMPANY
PUBLIC ACCOUNTANT

Corporate Taxes — Partnership Taxes

Individual Taxes — Investment Analysis

AND

Tax Planning

CALL FOR AN APPOINTMENT

(914) 963-5280 (Between 9 AM - 3 PM)

(914) 968-9482 (Between 7 PM - 12 AM)

"SERVICE OFFERED AT OUR BEST"

R.K VIDEO DUB — PAL • NTSC • SECAM

**PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:**

## DIGITAL SYSTEM

**PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")**

**ASK FOR BELANI**

## R.K. VIDEO DUB, INC.

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
**(718) 639-2881 • (1-800) 851-8514**

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.



DIGITAL COMPUTERIZED MACHINE

**ASK FOR LILU SAM AND RAJ (718) 803-1013**

**WE DO VIDEO COVERAGE OF WEDDINGS $35 — ½ Hour (min. 3 Hrs.)**

***SPECIAL OFFER***

## GET $5 OFF

**Regular Price of $39.95 per tape up to 3 hours WITH THIS COUPON**

(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

**EXTRA COPY $15 ONLY**

# భార్యా - భాషా : కే. సరోజ, TORONTO, CANADA

"పట్టూ! తెలుగు సరిగ్గా మాట్లాడు." చెప్పాడు మాధవరావ్ తన భార్యకి.

"నేరుసుకుంటు" చెప్పింది పట్టు.

"మూడేళ్ళ నుంచీ ఇట్లాగే అంటూ ఆ దరిద్రపు తెలుగు మాట్లాడుతున్నావ్."

"మరి నాకుం కొంచెం దానే వరుస్తుది."

"దానే, దీనే.. వొద్దని ఎన్ని సార్లు చెప్పానేను! ఇప్పటికే ఎగతాళి చేస్తున్నారందరూనూ." కొద్దిగా మందలింపు, మరికొద్ది ఓర్పింపు మేళవించాడు.

"అదికి దానే ఎనకు నల్ల తెలిసిన తమిళ్, కన్నడం, కొంజం తెలుంగు, కొంజ వుండు హిందీ, ఇంగ్లీషు కలంది పేసినాను."

"ఖర్మ! ఖర్మ.. ఇన్ని భాషలు తెల్సిందానివి తెలుగు నేర్చుకోవడానికే మొచ్చింది తెగులు." విసుక్కున్నాడు.

"తెలుంగు కాదా నాను కత్తుకునేది! తె..లు అంటున్న."

"తెలుగు రాకపోవటంతో నా ప్రాణానికొచ్చింది. పెళ్ళి నేర్చుకో మీ అమ్మ మొగుడి దగ్గర."

"నువ్వు దానే మా యమ్మ మొగుడు." నవ్వింది పట్టు.

టొరంటో స్టార్ ముఖానికి అడ్డంగా పెట్టుకుని చదువుతున్న మాధవరావ్ ఒక్కసారి నాలుగడుగుల ఎత్తున ఉలిక్కిపడ్డాడు.

× × × ×

మాధవరావ్ గుంటూర్లో పుట్టి పెరిగాడు... అతని తండ్రి కృష్ణమాచారి.. ఆయుర్వేద వైద్యుడు. తల్లి అనంతలక్ష్మమ్మ ఎలిమెంటరీ స్కూల్లో తెలుగు టీచరు. వాళ్ళ ప్రక్క యింట్లో ఒక మొదలియార్ కుటుంబం వుండేది. వాళ్ళతో స్నేహం కలియడం వల్ల మాధవ్ కుటుంబంలో వారు కూడా తమిళం కొద్దో గొప్పో మాట్లాడుతుంటారు.

మాధవ్ గుంటూరు హిందూ కాలేజిలో ఇంటరు వరకూ చదివి విజయవాడ సిద్ధార్థలో ఇంజనీరింగ్ ముగించి.. తన దాకు స్టూడెంటుగా వచ్చి, తెలివిగా ఇమ్మిగ్రెంట్ అయి చక్కటి ఉద్యోగం సంపాదించుకున్నాడు. అతను పెళ్ళిచూపుల నిమిత్తం ఇండియా వెళ్ళినప్పుడు గుంటూర్లో ప్రక్కింటి మొదలియార్ యింటికి చుట్టపు చూపుగా వచ్చిన 'పట్టు'ను చూడడం తటస్థించింది... తెల్లగా, సన్నగా, పొడుగ్గా, తీర్చిదిద్దిన కనుముక్కు తీరుతో, నల్లటి పొడవైన వాల్జడలో వున్న పట్టును చూసి మురిసిపోయాడు. ఆ తరువాత ఎక్కడ పిల్లల్ని చూసినా నచ్చలేదతనికి. పట్టు తండ్రి పరమశివన్‌కి చీరల వ్యాపారం కావటంతో పట్టు ఎప్పుడూ పట్టు చీరలే కట్టుకుంటూండేది. రోజుకి పది చీరలు కూడా మార్చుకుంటూండేది. జీరాడే కుచ్చిళ్ళతో, జడకుప్పెలతో, ప్రాణం వచ్చిన అజంతా శిల్పసుందరిలా, వయ్యారంగా నడుస్తూ వేసవి కావడం వల్ల తట్టెడు మల్లెపూలు తమకం కలిగించేలా తలలో తురుముకుని.. డాబా మీద అటూ, యిటూ పచార్లు చేస్తూ.. మాధవ్వుటి మనస్సు మరింతగా దోచుకుంది. అందానికే- మాతృభాషకే సమానమైన ప్రాధాన్యత నిచ్చే మాధవ్ భాష దేముందిలే, నేర్పుతాను అని మనస్సును సమాధానపరచుకున్నాడు.

ఉభయ పక్షాల వారి అంగీకారంతో వైభవంగా జరిగింది వాళ్ళ పెళ్ళి.

ఆ మత్తులో చిత్తయిపోయి.. భాష కాదు ముఖ్యం భార్య అనుకుని భార్యకీ- భాషకీ భేదం తెలియకుండా గడిపేశాడు మూడేళ్ళ. తెలుగు ప్రజల మధ్య మసలుతుంటే.. తన భార్య తెలుగు ఇబ్బంది కల్గిస్తోంది. అదట్లా వుంచి.. ఫిర్యాదులు కూడా అధికమవుతున్నాయి ఈ మధ్య. అందుకోసం, రోజూ ఒక గంట తను దగ్గరుండి, తెలుగు మాట్లాడ్డం, వ్రాయడం, చదవడం నేర్పుతున్నాడు.. కానీ పట్టు.. పట్టుమని పది తెలుగు మాటలు అరవం కలపకుండా మాట్లాడలేక పోతోంది.

తన ప్రయత్నం కొనసాగిస్తూనే వున్నాడు మాధవ్.

× × × ×

సాయంత్రం అయిదు గంటల సమయం. ఒకవైపు నుండి పింజల్లా 'స్నో' పడుతోంది. మరొకవైపు నేతి బీరకాయలో నెయ్యి చందంగా ఎండ కూడా వుంది. మాధవరావ్ మిత్రుడు చక్రవర్తి.. కారు పార్క్ చేసి లోపలికి వచ్చాడు.

"ఎవరొచ్చారు పట్టూ?" అడిగాడు మాధవ్.

"మొగుడు"

"ఎవరి మొగుడు..?"

"నా మొగుడు, ఇల్లి అంటే నీ మొగుడు."

విసుక్కోకుండా ఎంతో సహనంగా అడిగాడు మాధవ్.

"దానికి మీనింగ్ చెప్పు"

"ఏమో తెరీలే. ఆ రోజు మీ ఆఫీసులో నీ మొగుడు వచ్చినాడని నీవు దానే చెప్పినావు."

తలగోక్కుంటూ, అమాయకంగా అడిగింది పట్టు.

"మగవాడు, మొగుడు కాదు" నవ్వాడు మాధవ్. గుర్తుంచుకోమని మరోసారి హెచ్చరించాడు కూడానూ.

× × × ×

ఆదివారం ఉదయం పదిగంటల సమయం. మొఖం కడుక్కుని, కాఫీ త్రాగుతూ.. తీరుబడిగా ఫ్యామిలీ రూములో టీవీలో ఏషియన్ హొరైజాన్స్ చూస్తున్నాడు మాధవరావ్. పట్టు గతరాత్రి జరిగిన విందుభోజనం తాలూకు వస్తువులు సర్దుకోవడం, గిన్నెలు తోమడంతో తలమునకలుగా వుంది.

ఫోను ట్రింగ్, ట్రింగ్, ట్రింగ్ మంది. మూడవసారి రింగ్ అవగానే రిసీవరందుకున్నాడు మాధవ్.

"ఇదిగో మాధవ్. ఇంకెప్పుడూ మీ యింటికి పిల్చి అవమానించకు." కంఠం కొంచెం కరుగ్గా వుంది.

"ఏమైందండీ, సుబ్బారావ్ గారూ?"

"ఏమైందా! నా శ్రాద్ధానికి సన్నాహం. అయినా లక్షణంగా తెలుగు మాట్లాడే పిల్లను చేసుకోక, ఈ అరవ తెలుగుపిల్లను చేసుకుని, పైగా మమ్మల్ని ఆహ్వానించి ఇంతగా అవమానిస్తావా? నేను తెలుగు సంఘంలో నీతో సహకరించనందుకు ఇన్ని మాటలనిపిస్తావా? మేమేమీ తిండికి రాలేదు మీ యింటికి. ఛీ...."

"విషయమర్థం కావటం లేదండీ"

"నీ కెక్కడ అర్థమయి తగలడుతుందిలే. భోజనానికి పిల్చి గుంపు వచ్చారు, వండి పెయ్యాలి అంటుందా.. పైగా మా పిల్లల్ని పట్టుకుని నల్ల పిల్లలు అంటుందా! ఎంత తెలుగు రాకుంటే మటుకు! కుటుంబంలో వున్న వాళ్ళని, చెట్టంత వాళ్ళని పట్టుకుని వివాహం కావాలా అంటుందా?"

"క్షమించండి" నొచ్చుకున్నాడు మాధవ్.

"ఆవిడకు సరియయిన తెలుగు అలవాటు చెయ్యి,

లేకపోతే చక్కటి ఇంగ్లీష్ అయినా నేర్పవయ్యా. ఆ తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ కదంబంలో మా ప్రాణాలకొస్తున్నది. మా ఆవిడ ఒకటే సతాయింపు మళ్ళీ వివాహం ఏమిటని?" ఫోను పెట్టేశాడతను.

ఐదు నిముషాల్లో మళ్ళీ ఫోను.

"హల్లో, మాధవ్. మన స్నేహం ఇంత అర్థాంతరంగా తెగిపోతుందని కల్లో కూడా ఊహించలేదురా" బాధగా అన్నాడు ఉమాపతి.

"ఏమైందిరా?"

"నా తద్దినం పెడుతున్నది మా ఆవిడ నిన్న మీ ఇంటికి డిన్నరంకు తీసుక వచ్చినందుకు."

"ఏమిట్రా?"

"ఇంకేముందిరా మాధవ్, మన స్నేహానికి 'తిలోదకాలు' మా ఆవిడా, మీ ఆవిడా మాట్లాడుతున్నప్పుడు మీ ఆవిడేమో... మీరు వచ్చేవరకు ఉమాపతి తమ పక్కలో వున్నారంట అందట. ఇక చూసుకో మా ఆవిడ నన్ను బ్రతుక నివ్వడం లేదనుకో... నెత్తీ, నోరూ బాదుకున్నా నమ్మటం లేదు. ఆవిడ తమిళం, తెలుగులోకి అనువదించి, పక్కలో అనే దాన్ని ఇలా పలుకుతుందని..." 'అది ప్రక్కన' అని ఎంత మొత్తుకున్నా ప్రయోజనం లేకపోయిందిరా.. బాబ్బాబు... నీకు పుణ్యముంటుంది. గానీ, ఆవిడకు తెలుగు నేర్పరా నాయనా, లేకపోతే ఇంగ్లీషైనా సరే..."

ఏడవాలో, నవ్వాలో తెలియటం లేదు మాధవ్‌కి.

రెండు నిముషాల్లో మళ్ళీ ఫోను తయారు.

"ఇదిగో మాధవ్" పిలిచాడు క్రాంతికుమార్.

"ఆఁ"

"ఇంకెప్పుడూ మా ఇంటికి మమ్మల్ని పిలవకు."

"ఏమైందండీ!"

"ఏమైందా! నిన్న మీ ఆవిడ అన్నీ అపశకునపు పలుకులన్నీ పలికిందిగా! దాని ఫలితమే.. మా ఇద్దరు పిల్లలూ తెల్లారేసరికి సిక్కయినారు."

"ఏమైందండీ!"

"సిగ్గు లేదుటయ్యా నీకు ఇంకా అడిగేందుకు. నన్నేమో పోయి ఏడవండి అందా (వెళ్ళి రండి). ఇయానేమో ఇద్దరు పిల్లల్ని ఇంట్లో పూడ్చి పెట్టినారా? (ఇంటికి పంపించారా?) పళ్ళు వుండవుటయ్యా నాకు! పిల్ల లెలా వుంటారో ఏమో." వణికింది ఆయన స్వరం.

ఈసారి ఒక్క నిముషంలోనే ఫోను.

"పట్టూ, ఫోను తీసుకో." సహనం కోల్పోయాడు మాధవ్.

"మాధవ్‌ని పిలవండి" కటువుగా వుంది శ్యామలమ్మ పిలుపు.

"ఎన్నాంగో. తెలుగు పేసరదు."

"సరే, ఆ ఫోనిట్లా తగలెయ్."

"చూడవయ్యా మాధవరావ్. నిన్న డిన్నరుకు పిలిచి.. అబ్బ! ఎంత సిగ్గు చేటు! ఎంత అవమానం! ఎంత తలవంపులు."

"ఏమిటండీ." నీరసమొచ్చింది మాధవ్‌కి.

"నువ్వు నా తమ్ముడిలాంటి వాడివనుకున్నానయ్యా. ఇండియాలో పెళ్ళి చేసి.. నా కూతుర్నీ, అల్లుణ్ణీ ఇక్కడికి తీసుకొచ్చి నెల రోజులు కూడా కాకముందే.. ఏదో నువ్వు పిల్లవుగదా అని వచ్చినందుకు మంచి శాస్తి జరిగింది. మీ ఆవిడేమో 'పెళ్ళికూతురికి కాడుకేరి?' అని అడగడం మా అల్లుడు విన్నాడట తెల్లవార్లూ ఇక ఇండియా వెడతాను.. లేకపోతే విడాకులు తీసుకుంటాను అని ఒకటే గొడవ.. ఏమిటయ్యా అంటే మీరింత వయసు వంచకులను కోలేదు. తడిగుడ్డతో గొంతులు


# Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


శ్రీరంగనాథ శఠగోప యతీంద్ర దృష్టం
లక్ష్మీనృసింహ శఠజిత్ కరుణైక పాత్రం
శ్రీరంగవీర రఘురాట్ శఠగోప హృదయమ్
వేదాంత దేశిక యతీంద్రమ్ అహం ప్రపద్యే.

@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@

## GITA DISCOURSES BY PANDIT VENKAT KANUMALLA.

A series of TEN lectures will be delivered on the following SUNDAYS, 2 - 5 P.M.. All are cordiately invited to attend. For particulars: please call: (914) 624-8393, (914) 947-5758 or (914) 354-1687.

| | |
|---|---|
| 12/4/88 | Uma & V. SubbaRao's residence (201) 337-6283 |
| 12/18/88 | Lakshmi & P.S. Rao's residence (914) 624-8393 |
| 01/08/89 | Lakshmi & K. Bapineedu's residence (201) 337-2078 |
| 01/22/89 | Rani & V. Ranga Rao's residence (914) 634-0620 |
| 02/05/89 | Kalpana & V.R. Alluri's residence (201) 592-0526 |
| 02/19/89 | Subhashini & B.S. Reddy's residence (914) 357-5724 |
| 03/05/89 | Prasuna & Janardhanareddy's residence (201) 947-5758 |
| 03/19/89 | Aruna & T. Bharati's residence (914) 623-0345 |
| 04/02/89 | Simantini & Seetharamaiah's resi. (201) 445-8254 |
| 04/09/89 | Radhika & Ramulu Nagubandi's resi. (914) 634-4004 |

**Please inform the hosts about your participation a week in advance.**

@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@@

తాసే రకాలనుకోలేదు. ఇక్కడి కొందరు కెనేడియన్లలాగే.. పెళ్ళికి ముందే ఒక పిల్లవాణ్ణి కన్నదన్న మాట మా అమ్మాయి." ఆ అనరాని మాటలన్నీ అంటున్నాడనుకో. అసలే ఛాందస కుటుంబంలోని వాడు. ఇండియాలో చదువు.. సంధ్యలు.. మరి అతని బుర్రకి ఇలాంటి ఆలోచన సమంజసమే" అని మేము సర్దిచెప్పుకుని ... ఆవిడకు తెలుగు సరిగ్గా రాదయ్యా ఆ పెత్తే నోరూ కట్టుకున్ని ఈపూట కాఫీ కూడా తాగకుండా భీష్మించుకు కూర్చున్నాడు నువ్వు మా అల్లుడికి కాస్త నచ్చచెప్పవయ్యా!" ఆ అల్లుడికి చెంపఫోనందిచ్చింది శ్యామలమ్మ.

మాధవరావు ఈ కొత్త పెళ్ళికొడుక్కి సాధ్యమైనంత విపులంగా విశదీకరించాడు! పెళ్ళికుమారుకొడుకంటే పట్టు భాషలో "పెళ్ళి కొడుకని.

"మాలాంటి వాళ్ళకోసమైనా మా ఆవిడ తెలుగు భాషాభివృద్ధికి మీరు నడుం కట్టుకోవాలి సార్. మీరు పూనుకోకపోతే లాభం లేదు. లేకపోతే నాలాంటి యువకులు క్షణికావేశానికి లోనై.. చక్కటి కాపురాల్ని చిక్కుల పాలు చేసుకోవటమే కాక.. ఇమ్మిగ్రేషన్ వదులుకుని ఇండియాకు వెళ్ళేందుకు సంసిద్ధులవుతారు కాబట్టి మాలాంటి వారి క్షేమం దృష్ట్యా మిమ్మల్ని మరోసారి అర్థిస్తున్నాను సార్" ఫోను పెట్టేశాడతను.

వెర్రిమొండి.. ఫోను డిస్కనెక్టు చేశాడు మాధవరావు.

పట్టు స్వచ్ఛమైన తెలుగు వారిలా తెలుగు మాట్లాడగలిగేవరోజే తను తన మిత్ర బృందంలో కలవటం.. అప్పటివరకూ అజ్ఞాతవాసమే అందరికీ శ్రేయస్కరం... నిట్టూర్చాడు మాధవరావు.

"ఇదిగో.. మరి పన్నెండయినాది. వివాహం రావాలా?" అడిగింది పట్టు.

మండిపడ్డాడు మాధవరావు.

"నా బొంద. నా పిండాకూడు. ఒక వివాహం చాలక. ఈ సారి మలయాళీ మహంకాళిని చేసుకుంటే సరి. బుద్ధి లేకపోతే సరి ఎన్నిసార్లు చెప్పినా. 'వివాహం కాదు, భోజనం. నీకు అంత గుర్తుండకపోతే అన్నం తినమని చెప్పు. ఈ వేళ, ఫోన్లతో నా ప్రాణం విసిగిపోయింది."

* * *

పట్టూ! ఎలాగూ ఇండియా వెళ్తానంటున్నావ్ కదా! గుంటూరు వెళ్ళి మా అమ్మ దగ్గర నాలుగు నెలలో, లేక సంవత్సరమైనా సరే, వుండి, మంచి తెలుగు నేర్చుకురా.. వ్రాయటం, చదవటం రాకపోయినా పరవాలేదు కానీ.. అర్థం మారకుండా మాట్లాడగల్గితే ధన్యుణ్ణి." చెప్పాడు మాధవరావు.

"సరి! సరే! పోరే!" అందమైన పలువరస ఆహ్లాదం కల్గించేలా అందంగా నవ్వింది పట్టు.

## వ్యక్తి స్వాతంత్ర్యము

— ఇందిర, SUFFERN, NY

డెమోక్రసీ
గ్యారంటీ చేసే
వ్యక్తి స్వాతంత్ర్యం...
ఖతమ్!
ఓటేస్తే
గద్దెక్కిన
మరుక్షణం!!

CONVIENIENT ONE STOP SHOPPING

VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.
& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

VIRANI JEWELER'S
WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS
24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS
All our products are fully guaranteed!
548-4111

Jesal Sari
LATEST IN FASHION
SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS
548-4110

EDISON APPLIANCES
House of 110/220 Volt Appliances
Digital Tape Conversion Lab.
PAL-NTSC-SECAM & Vice Versa
Special: $18.99 per Tape.
494-8040

DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287 Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left > Pass Shop Rite traffic light, drive about 1/4 mile on right side, SUGAR TREE PLAZA

1692 Oak Tree Road Edison, NJ

Dr. Venkat N. Kanumalla
Pomona, NY. 

1. What are the "Panchalohas"? A: Gold, Silver, Copper, Zinc and Tin.
2. Can a devotee pray for something? A: Well- all such prayers are good but not the best. Such prayers are called KAMYA KARMAS or desire-motivated worship. Bhagawan Krishna says in Bhagavadgita: Ch 5, Verse 12: యుక్తాః కర్మ ఫలం త్యక్త్వా శాంతి మాప్నోతి నైష్ఠికమ్, అయుక్తః కామకారేణ ఫలేసక్తోనిబధ్యతే. (With the desire-motivated worship or work, you are bound to this world and with pure devotion, without any desires, you get the Moksha, Salvation). So anyone doing Kamya Karma is only Kamya Bhakta;, as said in Srimad Bhagavatam: "ధీరులు, నిరపేక్షులు, ఆత్మారాములునైన మునులు హరి భజనము నిష్కారణము సేయుదురు నారాయణుడట్టివాడు నవ్య చరిత్ర ="
(The valor, desire-less devotees and sages do the worship of Hari without any desires).
3. Kalki Avataram Details: A: Sriman Narayana will incarnate as Lord Kalki in Kaliyuga at the end of its first quarter ( Kaliyuga is for 432,000 years. One quarter is 108,000 yrs. and we have actually completed 5088 years so far.) in the village of Sambala in the state of Uttara Pradesh in India to a pious Brahmin Vishnuyas. This is in Srimadbhagavatam.
4. What is Upanayanam? A: It is to awaken the eye of knowledge (Brahmajnana). It is also for the person to have a second birth (Dwija) to learn about the Lord similar to the Baptism in Christianity and Barmitzvah in Judaism. It is also the beginning for the study of Vedas and Upanishads. Upanayanam is a prerequisite for knowing Parabrahma. Anyone who wants to learn Brahma Janna will take the initiation rite of Upanayanam. The wearing of the Sacred Thread (యజ్ఞోపవీతము) is a part of Upanayanam. Traditionally, this ceremony is for Brahmins, Vaisyas, Kshatriyas and some classes of Sudras in Hinduism. But, the sacred thread ceremony is not a must for surrendered souls who want to have Brahma Jnana. For the surrendered souls, Lord Kirshna, MANTHROPADESAM (Rendering of the Sacred Words) Acharyas is SUPERIOR TO THE CEREMONY OF UPANAYANAM.
5. Who is Lord Ranganatha? A: Lord Ranganatha is the First and Foremost ARCHA VIGRAHA form of Lord Sriman Narayana. Lord Sriman Narayana is Adyantha Rahita, the first created by Brahma. Brahma prayed to Sriman Narayana to bless him with a VIGRAHA for his daily worship. Lord Narayana gave His own form of ANANTA SAYANA SRIMAN NARAYANA, also known as RANGANATHA to Brahma for his daily worship. When King Ikshwaku (one of the illustrious forefathers of Lord Rama of Raghu dynasty) pleased Brahma and prayed for an Arch Vigraha, Brahma gave Ikshwaku, his own Ranganatha. This vigraha was worshipped by all the Raghu Vamsa Kings and also by Lord Rama Himself. (Hence the title for Lord Ranganatha as Periya Perumal or Bhagawan's Bhagavan = for Lord Rama is Bhagawan Narayana and Rama's Bhagavan is Ranganatha). After the Ravana Samharam and Sri Rama Pattabhishekam, Lord Rama was giving away many gifts to all those who helped Him get Sita back and when He turned to Vi Vibhishana, Lord Rama was so overwhelmed with his devotion, He gave him His own worshipful Bhagawan Lord Ranganatha saying that He is not having any other valuable thing other than His own Lord to be given as a gift to Vibhishana. This Lord Ranganatha settled at Srirangam on the banks of Kaveri river. (while being taken to Sri Lanka from Ayodhya by Vibhishana). RANGANATHA meansthe Lord of the stage ( the stage or platform being the whole world, He the Lord and irector and all others being the actors acting their parts as directed by the Lord).
6. Is Lord Ranganatha an Amsa or Avatara of Lord Narayana? A: No, Lord Ranganatha is Narayana Himself. Lord Sriman Naryana's amsas and avataras are many, such as Leela, Amsa, Kalpanta, Yuganta and Vibhutyavataras and finally many many more as mentioned in Bhagavad-Gita, Chapter 10, Verse 40: "నాన్తోస్తి మమ దివ్యానాం - విభూతీనాం పరంతప ...."
and also in the verse 41: "యద్యద్విభూతి మత్సత్త్వా - శ్రీమదూర్జితమేవ వా - తత్తదేవావగచ్ఛత్వం - మమతేజోంశ — సంభవమ్.
and in verse 42 as: 'విష్టభ్యాహ మిదం కృత్స్న మేకాంశేన స్థిత్ జగత్ -'
i.e. there is no end or limit for Lord Srikrishna's amsas or avataras, anything that is superb, is but His ray and glitter and the whole world is but a fraction of His glory.
7. Why the Worship of Vishnu is considered to the the ultimate and why is He called Purushotthama - the Supreme Being? A: Hinduism is based on the APAURUSHEYA VEDAS and the RIGVEDA SAMHITA says: నారాయణాత్ బ్రహ్మ జాయతే - నారాయణాత్ రుద్రో జాయతే.. నిష్కళంకో, నిరంజనో, నిర్వికల్పో, నిరాఖ్యాతః; శుద్ధోదేవ ఏకో నారాయణః, న ద్వితీయోస్తి కశ్చిత్."
(That all the Divinites Brahma, Rudra, Indra and one and all are the manifestations of Lord Naryana and that He is the PURUSHOTTHAMA). The Upanishads say" యచ్చ కించిత్ జగత్ సర్వం దృశ్యతే శ్రూయతేపివా - అంతర్ బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః
(All the Chrachara Jeeva Rasis, whatever you see or hear, within and without are all in Naryana. Puranas say" సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనందనః, పార్థోవత్సః సుధీర్ భోక్తా దుగ్ధం గీతామృతం మహత్ ..".
(The sarva Upanishad Saramsa is Bhagavadgita, the ultimate gist of Upanishad is Bhagavadgita)

... contd.

Hinduism - (contd):
Sankaracharya says," గేయం గీతానామ సహస్రం... భగవద్గీతా కించిత ధీతా..."
Vallabhacharya says," ఏకం శాస్త్రం దేవకీ పుత్ర గీతం."
Ramanujacharya's philosophy is purely based on, " సర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ."
Skanda Purana says, "సర్వశాస్త్ర మయుగీతా..." , Mahabharata says," గీతాసుగీతాకర్తవ్యా కిమన్యైః శాస్త్ర విస్తరైః", Mahajana Bhishma says, " న వాసుదేవ భక్తానాం అశుభం విద్యతే క్వచిత్" , Maharshi Vedavyasa says, "ఆలోడ్య సర్వ శాస్త్రాణి విచార్యచ పునః పునః .. ఇదం ఏకం సునిష్పన్నం ధ్యేయో నారాయణో హరిః"
All the above Sastras and Mahatmas say only one thing, "అంత్యే నారాయణ స్మృతిః"
i.e. Bhagavad Gita is vali scriputre which is the essence of all Upanishads and Narayana is PARAMA-PURUSHA. Now, let us examine what Bhagavad Gita is saying "

a. Ch.7. verse 19: బహూనాం జన్మనామన్తే-జ్ఞానవాన్మాం ప్రపద్యతే, వాసుదేవస్సర్వమితి స మహాత్మా సుదుర్లభః
(After many births a knowledgeable person surrenders to KRISHNA saying that He is everything. Very rare is such a person.)

b. Ch.7, Verse 20: కామైస్తైస్తైర్ హృతజ్ఞానాః ప్రపద్యన్తే ఽన్యదేవతాః తం తం నియమ మాస్థాయ ప్రకృత్యా నియతస్స్వయా"
(Because of Prakriti, some people will go and worshi other Deities, as their prayers are desire-motivated and not being Jnanis (knowlegeables) depending upon their post- birth experiences and beliefs).

c. Ch. 7, Verse 21: యోయో యాంయాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి, తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్
(The sincerity and devotion of people to other Deities and also their worship is bestowed upon them by Lord Krishna)

d. Ch. 7, Verse 22: స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధనమీహతే, లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హితాన్
(The desires of all people that are fulfilled by other Deity worshipare actually sanctioned by Lord Krishna only).

e. Ch. 8, Verse 16: ఆబ్రహ్మ భువనాల్లోకాః పునరావర్తినోఽర్జున - మాముపేత్యతు కౌంతేయ పునర్జన్మ నవిద్యతే.
(The results obtained by semi-knowledged is temporary. Those worhsip Devas will go to Deva Loka and those worship Lord Krishna,will reach him.

f. Ch. 7, Verse 23: అంతవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్, దేవాన్ దేవయజోయాన్తి మద్భక్తాయాన్తి మామపి."
(Even if one goes to Brahma Loka, he has to combe back and take birth again. Only if one goes to Krishna, he will have re-birth).

g. Ch. 9, Verses 19 & 20: తే పుణ్యమాసాద్య సురేంద్రలోకమశ్నంతి దివ్యాన్ దివి దేవభోగాన్
తేతం భుంక్త్వా స్వర్గలోకం విశాలం- క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి.

(People going to Devaloka can enjoy the Deva bhogas as long as their punyam is there. After enjoying the heavens, when the punyam is over all those people have to take birth again. So for those who want to do kamya karma (desire-motivated) or Nishkama Karma (no desires-work) Lord krishna Says in C. 18, verse 66, సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహం త్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి మాశుచ"
(Leave aside all religious principles and surrender to Lord Krishna, He will relieve you of all sins. Do not worry.) For those not believing in Bhagavadgita, Ch. 16, Verse 23, "యశ్శాస్త్రవిధి ముత్సృజ్య వర్తతే కామకారతః
న స సిద్ధిమవాప్నోతి, న సుఖం న పరాంగతిమ్"
(For him who sets aside all scriptures and and behaves according to his own whims and fancies, neither he can be happy, nor can he attain salvation.)
Thus, worshipping Lord Krishna, the Parama Purusha, none other than Sriman Naryana, one attains salvation.

(The above are the interpretations of the meaning of the slokas in Bhagavad Gita. Each devotee is entitled his or her own interpretations. Your views are welcome and comments are always appreciated.(KR)


ఉత్తర అమెరికా తెలుగు సంఘానికి
పురజనుల ప్రాథమిక సూత్రాలు

1. వార్తా వితరణను ఎక్కువ చేయాలి: ప్రస్తుతం త్రైమాసికంగా వెలువడుచున్న "తానా పత్రిక"ను 1990 కంతా మాసపత్రిక కావాలి. సకాలంలో వార్తలనందజేయగలగాలి.
2. యువత కార్యక్రమములు: యువజనులకు మన సంస్కృతి నందించడం ముఖ్యం. ఆంధ్రప్రదేశ్, అమెరికా యువజనుల మధ్య వారధి నేర్పరిచి పరస్పర పర్యటనలు, సాంస్కృతిక బృంద పర్యటనలు మొదలయినవి ఏర్పాటు చేయుటం, Ms TELUGU-AMERICA, MR. TELUGU-AMERICA వంటి PAGEANTS ను నిర్వహించడం కూడా యిందులో ఒక భాగం.
3. మనో వికాస పథకాలు: తెలుగు వారి సామాజిక, సామాహిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, వేదాంతిక, భావోద్రేక విలువలను పెంపొందించుటకు, చర్చించుటకు తగు వసతులను సమకూర్చుటం, -- విద్యార్థులకు సహాయం చేయటం.. ..

...... ఇంకా ఎన్నో ...... (వచ్చేనెల)

పై సూత్రాలను పాటించుటకు, ఆచరించుటకు
శ్రీ నల్లమోతు సత్యనారాయణ గారు
(TANA PRESIDENTIAL CANDIDATE,1989-91)
ప్రయత్నిస్తారు.

(INSERTED BY COMMITTEE FOR ELECTION OF NALLAMOTHU SATYANARAYANA FOR TANA PRESIDENT)



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE AND PENSION SERVICES

**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**

(718) 762-7173
(718) 961-3654
(201) 463-0876

SEMINARS ON TAXES, INSURANCE AND PENSION TOPICS

CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# చిత్రవాణి

# గాయకుల నేపథ్యం

## ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం



ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం పాట ఎంత మధురాతి మధురంగా వుంటుందో ఆయన మాట తీరు అంతకు మించిన హాస్యోక్తులతో వుంటుంది. ఏవైనా ఉత్సవాలలో ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరిస్తే, ఆ వేడుకలు ఎంతో రసవత్తరంగా వుంటాయి. తనను శాలువాలతో ఎవరైనా సత్కరించినప్పుడు, నా శరీరానికి తగ్గట్టుగా ఈ శాలువా సరిపోదు. మరో సారికి మరింత పెద్ద శాలువా కావాలి అని తనను గురించి తానే చెప్పుకుంటారు. తన పేరును 'బప్పీ బాలబ్రహ్మణ్యం'గా వేదికమీద స్వయంగా పిలుచుకుంటారు.

ఆయనకు ఐస్‌క్రీం అంటే ప్రీతి. ఐస్ వాటర్‌ను వాడుతుంటారు. ఇవి తీసుకున్న తర్వాత పాటకు ఉపక్రమిస్తారు. సంగీత దర్శకులతో, ఆర్కెస్ట్రాతో ఉల్లాసంగా కబుర్లు చెబుతుంటారు. నూతన సంగీత దర్శకులు తమ తొలి పాట రికార్డింగ్ ఆయనతో పాడించాలని ఉత్సాహపడుతుంటారు. అదే విధంగా ఎక్కువ నిర్మాతలు పాటల రికార్డింగ్ ముహూర్తోత్సవాలను ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం పాట పాడడంతోనే ప్రారంభించడం జరుగుతుంది. 'మిమిక్రీ' అధ్యయనం చేసిన బాలు ఎక్కడ వున్నా అక్కడ హాస్యోక్తులు కొల్లలుగా వుంటాయి.

## పి.సుశీల

ఈమె పేరు సినిమాలు చూసే వారికే కాకుండా సంగీతపరులు, శ్రోతలు తెలియనివారుండరు. 'గాన కోకిల'గా, 'గానసరస్వతి'గా దక్షిణాది 'నైటింగేల్'గా లెక్కకు మించిన సంగీత బిరుదులను శ్రీమతి పి.సుశీల సముపార్జించుకుంది. ఆమె పాడింది మొదలు నేటి వరకు ఆమె పాటలు రేడియోలో రాని రోజంటూ లేదేమో.

పి.సుశీల మితభాషి. రికార్డింగ్ థియేటర్‌కు వచ్చింది మొదలుకుని వెళ్ళే వరకు ఆమె ఏకాగ్రతంతా పాట పైనే వుంటుంది. స్వచ్ఛందమైన తెలుగు ఆడపడుచులా దుస్తులు ధరించుకుని ముసిముసి నవ్వులతో రికార్డింగ్ థియేటర్‌కు వస్తుంది. ఎవరైనా పలుకరిస్తే ముసిముసిగా నవ్వుతుంది. ఆమె ఎదుటివారితో మాట్లాడితే పక్కవారికి కూడా వినిపించనంత చిన్నగా సమాధానం చెబుతుంది. పత్రికల వారికి ఎంతో దూరంగా వుంటుంది. ఏదైనా విషయం గురించి అడిగినప్పుడు "నా పాట విషయంలో నేను నిమగ్నమైవున్నాను. దాని గురించి



తర్వాత చూద్దాం" అంటూ తప్పుకుంటుంది. సాధారణంగా వేడుకలకు ఆమె తన శ్రీవారితో కలిసి జంటగా వస్తుంది.

## ఎస్.జానకి

ఆరేళ్ళ పాప గొంతునుండి అరవై ఏళ్ళ వృద్ధురాలు గొంతుగల స్వరంతో



పాడటం శ్రీమతి ఎస్.జానకికే చెల్లింది. విభిన్న గళాలతో ఆమె పాడినా, విన్నవారు ఎస్.జానకి గొంతును వెంటనే పసిగట్టగలరంటే, ఆమె ప్రతిభా పాటవాలు శ్రోతల్లో ఎంతగా జీర్ణించుకున్నాయో అవగతమవుతుంది.

ఆమె కట్టు బొట్టు తీరు ప్రత్యేక శైలిలో వుంటాయి. నెక్‌కాలర్ జాకెట్, కాసంత బొట్టు పెట్టుకుంటుంది. ఎలాంటి ఆభరణాలను ఆమె ధరించదు. పాటల రికార్డింగ్ సమయంలో పాట గురించి ఒకసారి వివరిస్తే చాలు, వెంటనే తనసహజత్వ ధోరణిలో పాడుతుంది.

పలు భాషా చిత్రాలలో పాటలు పాడడమే కాకుండా, శాస్త్రీయపరమైన సంగీత, భక్తి పాటలను కూడా ఎన్నింటినో ఎస్.జానకి గానం చేసింది. ఆమె కెన్నోబిరుదులతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సత్కారం కూడా లభించాయి. ఎస్.జానకి కుమారుడు మురలీకృష్ణ, నేపథ్య గాయకుడు కాకుండా నటుడుగా 'శృతిలయలు'లో పరిచయం కావడం విశేషమే మరి.

## చిత్ర

హఠాత్తుగా చిత్రసీమలో నేపథ్య గాయనిగా ప్రవేశించి, అతి స్వల్ప కాలంలో 'సింధుభైరవి' తమిళ చిత్రం ద్వారా జాతీయ స్థాయిలో 'ఉత్తమ నేపథ్య గాయని' కేంద్ర ప్రభుత్వపు అవార్డునందుకున్న ఉత్తుంగ గాన తరంగం కుమారి చిత్ర. కేరళ రాష్ట్ర ప్రభుత్వపు అవార్డునందుకున్న ఈ మలయాళ గాయకురాలు తమిళ, తెలుగు భాషల్లో పాటలు పాడుతూ ఆదరణ పొందుతున్నది.

సల్వార్, కమీజు (పంజాబీ డ్రెస్) ధరించే ఈమె ఎలాంటిరంగు 'మన్నీ' ధరిస్తుందో అలాంటి రంగుగల బొట్టును ధరిస్తుంటుంది. చిరు నవ్వుతో రికార్డింగ్ థియేటర్‌కు వచ్చే చిత్ర తెలుగు పాటనైనా, తమిళ పాటనైనా మలయాళంలోనే రాసు కుంటుంది. ఆయా భాషలకు చెందిన వారు ఒకసారి ఆ పాటను చదువగా శ్రద్ధగా వింటుంది. అంతే ఆ తర్వాత ఎంతో శ్రావ్యంగా పాట పాడుతుంది.

"పాడింది బాగుందా?" అని ఒకో సారి సంగీత దర్శకులను అడుగుతుంది. వారు అంగీకారం తెలుపగానే ఆ పాటను ఒకసారి రికార్డింగ్ థియేటర్‌లో విని ముసిముసిగా నవ్వుతూ చిత్ర సెలవు తీసుకుంటుంది.

— కౌండిన్య



## పోలీసు–కుక్క

ఓ కుక్క ఊరకే మొరుగుతుండడం చూసి ఎస్సై అడిగాడు తనతోటి కానిస్టేబుల్‌ని —

"కానిస్టేబుల్! ఆ కుక్క అలా మొరగడానికి కారణం ఏమయ్యుంటుందంటావ్?"

"ఆర్నెల్ల క్రితం ఆ ఇంట్లో దొంగలు పడ్డారండి" వినయంగా చెప్పాడు కానిస్టేబుల్.

—ఎ.వి.ఆర్. ప్రసాద్, నెల్లూరు

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

SPECIALIZING IN DIABETES

*** New Patients always Welcomed

*** Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

(201) 821-0873

Located at:

1950 Highway 27
North Brunswick, NJ

CALL FOR HOURS AND APPOINTMENT

WEEKEND AND EVENING HOURS AVAILABLE

**Livingston Pediatrics**
(Limited to infants; children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

**PAUL R. RAJAN**

**ATTORNEY AT LAW**

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

2 LINCOLN HIGHWAY
EDISON, NEW JERSEY 08820
Phone: (201) 321-1991

Member of NJ & NY Bar

(201) 937-4777

**KASTHURI POTHIRAJ, M.D.**

**OBSTETRICS AND GYNECOLOGY**

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901

**MATRIMONIALS** :: Correspondence invited :

M01. For well educated **Naidu** gentleman, 28 yrs, 5'7"tall, working in US; from educated naidu girls, PR/CT of US. Call Mr.Swamy at 718-358-2033.

M02. For a well qualified Brahmin gentleman,27 yrs 5'6"tall,MS(CS) employed in USA; From well educated Brahmin girls. Call Mr. Sastry at (214)517-6400.

M03. For a Viswa-brahmin gentleman,34 yrs,5'9"tall PhD, working in India; From US resident/citizen Telugu girls. Call Mr.Eshwar at (516)358-7842.

M04. For a well educated Brahmin gentleman,25 yrs 5'9"tall, Working in US; From US resident/citizen Brahmin girls. Call Mr.Murthy at (718)358-2033.

M05. For a highly educated Brahmin gentleman,32 yrs 5'8"tall, residing in US; From US **resident/citizen** Brahmin girls.Call Mr.K.S.Murthy at (801)328-1511.

M06. For Well educated Brahmin gentleman, 33 yrs, 5'4"tall, residing in US; from educated Brahmin girls, GC/CT of US. Call Dr.Vuppala (201)536-2161.

M07. Brother looking for alliances from immgr/ctzn girls for 25 yr handsome physician doing residency in warangal. Please call (201)769-8579

M08. For 25 yr madhwa Brahmin boy from respectable family, Bharadwaja gothram, 5'4", BS(EE), MBA, well employed US ctzn; from well qualified girls in US. Write to IIDI, PO Box 598 Bardonia, N.Y. 10954.

M09. For a Brahmin gentleman,29 yrs, 5'5"tall,MBBS, working in India; From educated Brahmin US im/ctzn girls. Please call Mr. Raju at (713)493-9054.

F01. Parents seek alliance for graduate working immigrant kamma girl,fair & attractive,24 yrs,5'3", From educated men in USA. Wr to addr below.(FDNVY)

F02. For a Telugu(vyd) Brahmin girl, Double MA in Journalism & Linguistics.30 years,5'3" tall, only child. From Telugu Brahmin professional men under 35 yrs old. Contact girl's uncle at (201)767-6225.

F03. For highly educated Brahmin girl,36 yrs,5'tall MS, PhD cand. residing in US; from educated Brahmin gentlemen, PR/CT of US. Call 814-237-5231.

F04. For a well educated Brahmin girl, 26 years, 5' tall; BS,In India; From well qualified Brahmin gentlemen in US.Call Mr.Chandrasekhar (516)624-8393

F05. For a **viswa-brahmin** girl,28 yrs,5'1"tall;MBBS, working in India; from Telugu gentlemen, US PR/CT. Please call Mr. Eshwar at (516)358-7842

F06. For a highly educated Brahmin girl,30 years, 5'1" tall; US immgrnt; From well qualified Brahmin gentlemen in US.Write to the address below.(FLNBY)

F07. For a Telugu vydeeki Brahmin girl, harithasa gotram,23 yrs,MBBS,presently in US;w/ trad. values, very attractive. From Telugu Brahmin professional men < 30 yrs. Contact girl's uncle (201)767-6225.

F08. For a highly educated Brahmin girl, 32 years, 5' tall, US Perm.Res; From well qualified Brahmin gentlemen in US. Call Ms.Brinda at (516)358-7842.

F09. For a MBBS Brahmin girl, 24 yrs, 5'1", doing residency in New Delhi from respectable family;From Medico Brahmin boys. Please call (313)981-0107.

F10. Brother looking for professional,handsome boys for good looking well educated 24 and 21 year US/PR Reddy girls, sys.analyst jobs. Call (203)658-2373.

F11. For a well educated Brahmin girl, 26 years, 5' tall; MS,In India; From well qualified Brahmin gentlemen in US.Call Mr.Chandrasekhar (516)624-8393

F12. For a educated Brahmin girl,24 years,5'1"tall working in NY; From US immigrnt/citizen Brahmin gentlemen. Write to address given below. (FBNAY)

F13. For a well educated Brahmin girl, 25 years, 5'3" tall; MS(CS); From well qualified Brahmin gentlemen US PR/CT. Call Mrs.Usha (919)848-9641

F14. For a Telugu niyogi girl of 25 yrs, 5'6"tall finished MBBS in 1986, presently working in Hyd'bad From Brahmin professionals. Wr to adr below.(FRGNJ)

F15. For a Telugu Brahmin girl, MS(Life Sc), M.Phil (Microbio) 24 yrs,5'6" tall, residing in India;From well settled Brahmin gentlemen above 5'10".; **AND**
F16. For a Telugu Brahmin girl, MS(genetics),24 yrs 5'2", residing in India;From well settled/qualified Brahmin gentlemen.; Write to Mr.Ramana K. Rao, Plot No 16, Laxminagar, Sec'bad-500003, AP, India.

F17. Slim attractive educated issueless vegetarian widow, 36 yrs, invites corresp. with photogr. from S.Indian professionals. Wr to adr below.(FJNOH)

F18. For a well educated Brahmin girl, 22 yrs, 5'6" residing in US; From well qualified Brahmin men in US. Please call Mr. Murthy at (412)341-2087.

Matrimonial correspondence/enquiries & information may be sent to : **TFAS - MS, P.O.Box 775 Basking Ridge, NJ 07920.**

PLEASE NOTE THAT **NEITHER** TFAS, TELUGU JYOTHI **NOR** ANY OF IT'S MEMBERS ARE RESPONSIBLE FOR ANY CONSEQUENCES RESULTING OUT OF THIS COLUMN.

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి బహుమతి పొందిన కార్టూను






తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ

# పరోపకారి

-ఎస్.టి. రావు



వీధి అరుగుమీద కుర్చున్న కృష్ణమూర్తిగారు కాగితం, కలం తీసుకుని వ్రాయడానికి ఆరంభించారు.

"ఎవరికండీ లెటరు?" — అడిగారు శాంతమ్మగారు.

"రాంబాబుకి"

"ఒక్కసారి చూడాలని వుందని రాయండి", అంటూ ఆయన్ని సమీపించిందావిడ.

రాంబాబు ప్రసక్తిని అలా వెళ్తూ ఆలకించిన ఐసు బండి రాముదు, "రాంబాబుగారికి ఉత్తరం రాస్తున్నారేటి పంతులుగారు! ... ఆ బాబు వడిగేవని చెప్పండి" అన్నాడు. ఆ వెనకనే వస్తున్న పని ముసలిదీ ఇంత ముఖం చేసుకుంటూ "ఆ బాబుని బగమంతుడు సల్లగా సూడాలి. పరోపకారి పాపన్న. ధర్మాత్ముడు ... ఉత్తరం రాయమని సెప్పండి బాబూ" ... అంటూ కృష్ణమూర్తిగారిని సమీపించింది.

కృష్ణమూర్తిగారి ముఖం నవ్వుతో వికసించింది.

"రాస్తున్నానే తల్లీ రాస్తున్నాను. రాంబాబుకి ఉత్తరం రాయకపోతే మీరంతా ఊరుకుంటారా" అన్నారు శ్రీకారం ముదుతూ.

రాంబాబు పది సంవత్సరాలుగా ఈ ఊళ్ళో ఒక బేంకులో ఫీల్డు ఆఫీసర్‌గా వుండేవాడు. ఏవో కారణాల వలన ఈ మధ్యనే రాజమండ్రి బదిలీ చేయించుకుని వెళ్ళిపోయాడు. ఇక్కడ వుండేటప్పుడు నిరుద్యోగ యువకులకు చాలామందికి అతను ఉద్యోగాలు వేయించాడు. ఎంతోమందికి బేంకు ఋణాలిప్పించాడు. అవసరమయినవారికి చేతనైన ధన సహాయం చేశాడు. అతని వలన ఏదో ఒక సాయం పొందినవారిలో కృష్ణమూర్తిగారు కూడా ఒకరు. అక్కడివారేగాక అతన్ని ఎరిగున్నవారు సైతం అతన్ని ఒక దేవతగా భావించేవారని చెప్పకోవచ్చు. అతను ఊరు విడిచి వెళ్తున్నప్పుడు పిల్లలూ, పెద్దలూ అందరూ ఒక ఆప్తుడికి దూరమవుతున్నట్లుగా బాధపడుతూ సాగనంపారు.

కృష్ణమూర్తిగారు లెటరు వ్రాయడం పూర్తిచేసే సరికి మరో నలుగురు చేరి వున్నారు ... ఎవరికివారే రాంబాబు క్షేమాన్ని కోరుతూ ఆ ముక్క ఆ ఉత్తరం ముక్కలో రాయమని చెబుతున్నారు.

అందులోని ప్రతి వాక్యం అతని పరోపకార బుద్ధిని పొగుడుతూన్నదే! అందరూ అతన్ని పరోపకారాల దేవతగా భావిస్తున్నవారే!

ఒక వారం గడిచాక రాంబాబు నుంచి లెటరు వచ్చింది కృష్ణమూర్తి గారికి. అందరినీ కుశల ప్రశ్నలు అడిగాడు. తను ఊరు విడిచిన తరువాత తలొక్కరి నుండి ఒక్కొక్క ఉత్తరం తనకు వచ్చిందని వ్రాశాడు. అందరూ తనకు కృతజ్ఞతలు చెప్పినవారేనని తెలియచేశాడు. ఇంకా ఇలా రాశాడు

"మీ పొగడ్తలూ, మనవారంతా నాకు తెలిపే కృతజ్ఞతలూ, ఇవన్నీ వింటూంటే మీకు ఒక విషయం తెలియచేయాలనిపిస్తున్నది. అది నా స్వభావంలో నాకే అర్థంకాని ఒక భాగం — చిన్నతనంలో స్కూల్లో నాతో చదువుకొనే పిల్లలతో స్నేహంగా వుండేవాణ్ణి. వారికి పుస్తకాలు, చిరుతిళ్ళు కొనుక్కునేందుకు చిల్లర డబ్బులు ఇచ్చేవాణ్ణి. అయితే, వారిలో ఎవరికైనా ఆటల్లో దెబ్బలు తగిలాయని కాని, మాస్టారితో బెత్తం దెబ్బలు తిన్నారని కాని, పరీక్ష తప్పారని కాని నాకు తెలిస్తే - ఎందుకనో- ఆనందం కలిగేది. ఎవడైనా బెంచీ మీద నుంచి క్రిందపడి గుక్క తిప్పకో లేకుండా ఏడుస్తూంటే ఏదో తృప్తి కలిగేది. 'అయ్యో పాపం' అనిపించాల్సిన క్షణంలో 'మంచి పనయ్యింది' అన్నట్టు అనిపించేది.

ఇతరుల కష్ట వార్తను, శుభవార్తగా భావించే నీచ గుణం నాకెలా అబ్బింది? ఈ హింసా ప్రవృత్తి ఎలా తగ్గుతుంది? ఈ చెడుగుణం అప్పుడు మాత్రమే కాదు, ఇప్పటికీ, ఈనాటికీ నాలో వుంది. అయితే అది ఎంతోసేపు వుండదు. ఒక్క క్షణం మాత్రమే వుంటుంది. ఆ మరుక్షణం నాలోని వివేకం పని చేస్తుంది. 'అయ్యో పాపం' అనిపిస్తుంది. వెంటనే వారికేదో విధంగా సహాయపడతాను. ఇక్కడ మా ఇంటప్రక్క వుండే అబ్బాయి - శ్రీధర్ అని. బాగా చదువుతాడు. కొన్ని పుస్తకాలు కూడా ఉచితంగా ఇచ్చాను. డిగ్రీ పరీక్షలు బాగా రాశాడు. కాని పరీక్ష తప్పింది. ఆ వార్త నా చెవిన పడగానే - ఎందుకో మనసు శాంతించినట్టయింది. నా స్నేహితుడు, బేంకులో కేషియర్ ఒకతను - ఏదో తప్పు చేశాడన్న నేరంపై పోలీసులు కేసు బనాయించారు అతని మీద ... నాకు కచ్చ తీరినట్టనిపించింది. ఇవి కొన్ని ఉదాహరణలు.

## మిథ్య!

నేను—
శ్మశానానికి ప్రయాణమవుతున్న
శవాన్ని చూస్తున్నప్పటి
ఆలోచనలా వున్నాను!
ఆ—
ఆలోచన
ఆకాశానికి
బంధువు!
జీవితం—
గడ్డిపరకపై
నిలచిన
మంచు బిందువు!!

—పాయసం సుబ్రహ్మణ్యం

# మరదలిపై మోజు

కామేశ్వరరావుకు మరదలు విమల అంటే వల్లమాలిన మోజు.

మొదట పెళ్ళిచూపులకెళ్ళినప్పుడు పెళ్ళికూతురు కమలకన్నా ఆమె చెల్లెలు విమలే చాలా అందంగా, చలాకీగా కనిపించింది.

